నేటికీ మహిళ లపై దాడులు కొనసాగుతుండటం బాధాకరం

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 10 : నేటికీ మహిళలపై ఏదో రకంగా దాడులు కొనసాగుతూనే ఉన్నాయిని జిల్లా జడ్జి మైత్రేయి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రంగారెడ్డి కోర్టులో ఓ మహిళా జడ్జిపై జరిగిన దాడి పట్ల న్యాయవాదులు మద్దతు ప్రకటించి నిరసనలు చేపట్టడం హర్షణీయమని అన్నారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటికీ సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు కొసాగుతూనే ఉందని, సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అనేక రకాలుగా కామెంట్స్ చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. విచక్షణ లేకుండా చిన్న పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారని, చిన్నారుల వాంగ్మూలాల్ని నమోదు చేసిన తర్వాత మూడు నుంచి నాలుగు రోజులవరకు తినాలని అనిపించదని వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం పిల్లల్ని విదేశాలకు పంపించడం మానుకోవాలని తెలిపారు. తల్లి క్రమశిక్షణలో పిల్లలకు మంచి నడవడిక, అలవాట్లను నేర్పించేందుకు కృషి చేయాలన్నారు. మహిళా న్యాయమూర్తుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, జిల్లా జడ్జి సురేశ్, పోక్సో కోర్టు జడ్జి అనిత, మెజిస్ట్రేట్లు అరుణకుమారి, సౌమ్య, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రథయాత్ర

భగవాన్ ఖాతు శ్యామ్ రథయాత్రను ఘనంగా నిర్వహించారు. హమ్ లాడ్లే సవా రియా కే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘోష మహల్ హిందీ నగర్ నుండి కాచిగూడ శ్యాం బాబా మందిరం వరకు ఈ రథయాత్రను చేపట్టారు. బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశిశ్‌కుమార్‌వ్యాస్, ప్రేమ్ జోషి, సజన్ కుమార్ అగర్వాల్, అవినాశ్ అగర్వాల్, సందీప్, పవన్, శ్యామ్ గుప్తా, సాయినాథ్ పాల్గొన్నారు. – అబిడ్స్, మార్చి 10

ధర్మనిధి సాహిత్య పురస్కారాలు..

తెలుగు యూనివర్సిటీ, మార్చి 10: తెలంగాణ సారస్వత పరిషత్తు సాహితీ ప్రముఖులకు ధర్మనిధి సాహిత్య పురస్కారాలను సోమవారం ప్రకటించింది. 2025 సంవత్సరానికి గాను డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారానికి గాను మౌనశ్రీ మల్లిక్‌ను, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారానికి డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ, నారపరాజు రాఘవ సీత పురస్కారానికి టి. శ్రీరంగస్వామిని, ఆచార్య మడుపు కులశేఖరరావు పురస్కారానికి గుండె డప్పు కనకయ్య, డాక్టర్ బి.ఎన్.శాస్త్రిపురస్కారానికి గాను ద్యావనవల్లి సత్యనారాయణను, బూర్గుల రఘునాథరావు పురస్కారానికి గాను డాక్టర్ వి. శంకర్‌ను, డాక్టర్ కె. అంజిరెడ్డి పురస్కారానికి గాను బైస దేవదాసును ఎంపిక చేసినట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీన సాయంత్రం ఆబిడ్స్ తిలక్‌రోడ్డు లోగల తెలంగాణ సారస్వత పరిషత్తు హాల్‌లో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరగనున్న కార్యక్రమంలో పురస్కార గ్రహీతలకు ఒక్కొక్కరికీ ఐదు వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సత్కరించనున్నట్లు చెన్నయ్య పేర్కొన్నారు.

రోగులకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ (ఫైల్)

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచే వర్తింపు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

గోల్నాక, మార్చి 10: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలకు వరంగా మారింది. ఆపత్కాలంలో అండగా నిలుస్తూ పేద, మధ్యతరగతి వర్గాల జీవితాల్లో భరోసా నింపుతోంది. రోడ్డు ప్రమాదాలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత ధైర్యాన్ని ఇస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యవసరమైన సమయాల్లో ముందుగానే బాధితులకు ఎల్‌వోసీ లు అందజేయడంతో వివిధ ప్రై వేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వారు ఉచితంగా వైద్యసేవలు పొందుతున్నారు. వ్యాధిగ్రస్తులకు సీఎం సహాయనిధితో వైద్యసేవలు అందుతుండడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే అంబర్ పేట నియోజకవర్గంలో దాదాపు గత 6 ఏండ్లకు పైగా ఎమ్మెల్యేగా కాలేరు వెంకటేశ్ బాధ్యతలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో 2019 జనవరి నుంచి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2వేల 342 మందికి రూ.13కోట్ల43లక్షల 72వేల మేరకు ఆర్థిక సాయం అందించి నగరంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో మొదటి వరుసలో నిలిచారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ..

వివిధ రకాల వ్యాధులతో చికిత్స పొందుతున్న రోగులకు, ప్రమాదాల్లో క్షతగాత్రులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోంది. గతంలో నిరుపేదలు వైద్యసేవలు చేయించుకునే స్థోమత లేక మృత్యువాతకు గురయ్యేవారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ సీఎం సహాయ నిధి నుంచి అధిక నిధులు వెచ్చిస్తూ దరఖాస్తు చేసుకున్న వారిని ఆదుకున్నారు.

2,342మందికి రూ13.50 కోట్ల సాయం..

అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక, నల్లకుంట తదితర డివిజన్లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి సాయం కోసం వచ్చే లబ్ధిదారులకు 2019 జనవరి 1 నుంచి ఇప్పటివరకు 2,342 మందికి సీఎం ఆర్ఎఫ్ ద్వారా మొత్తం రూ. 13 కోట్ల43లక్షల 72 వేల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మంజూరు చేయించి హైదరాబాద్ నగరంలోనే అంబర్ పేటను మొదటి స్థానంలో నిలిపారు.

గోల్నాక కార్యాలయంలో ప్రత్యేక సెల్..

గోల్నాక తులసీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం గత ఆరేండ్ల క్రితమే ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. ఆపత్కాలంలో బాధితులు వారి కుటుంబ సభ్యులు క్యాంపు కార్యాలయంలో సంప్రదింపులు జరుపుతున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ఎమ్మెల్యే ఎప్పటికప్పుడూ సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరుపుతూ.. వీలైనంత త్వరగా బాధితులకు చెక్కులు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం ఆన్ లైన్ లో దరఖాస్తు లు అందుబాటులోకి వచ్చినా క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించాం.

రాజకీయాలకు అతీతంగా

రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. గతంలో తొలి సీఎం కేసీఆర్ దగ్గరకు వెళ్లి రూ.5లక్షల వరకూ ఆర్థిక సాయం అందజేసిన రోజులున్నాయి. నియోజకవర్గంలో 2019 నుంచి ఇప్పటివరకు దాదాపు. రూ.13.5 కోట్ల మేర సహాయం అందించాం. ఇకపై కూడా అందించేందుకు కృషి చేస్తాం.

– కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్యే అంబర్‌పేట

మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

అంబర్‌పేట/ గోల్నాక, మార్చి 10 : తెలంగాణ ఉద్యమ చరిత్రలో అత్యంత కీలకమైన మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగిద్దామని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె రూబీ స్టీవెన్‌సన్, ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న తెలిపారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తి సందర్భంగా సోమవారం అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిలియన్ మార్చ్‌తో తెలంగాణ సకల జనులు మొత్తం ఉద్యమబాట పట్టారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర పాలకులు మిలియన్ మార్చ్‌ను విఫలం చేయాలని తీవ్ర ప్రయత్నం చేసినా ఉద్యమకారులు తిప్పి కొట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ టీజేఏసీ నేతలు, ఉద్యమ నాయకులు రామగిరి ప్రకాశ్, బండి రమేశ్, ఉప్పు సుధాకర్, విద్యాసాగర్, అశోక్, వాసు, శ్రీనివాస్, పాండు, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకులకు సత్కారం

ఉద్యమంలో పాల్గొన్న న్యాయవాదులతో బార్ కౌన్సిల్ సభ్యులు

చార్మినార్, మార్చి 10: స్వరాష్ట్ర సాధన కోసం నినదించిన గొంతులు, అడుగులో అడుగులు వేస్తూ నిర్బంధాలను దాటుకుంటూ చేసిన పోరాటం స్వీయ పాలనకు నాంది పలికిన ఘటనలను న్యాయవాదులు మరో సారి స్మరించుకున్నారు. మార్చి 10న నిర్వహించిన మిలియన్ మార్చ్ 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిటీ సివిల్ కోర్ట్ లో న్యాయవాదులునాటి ఉద్యమ నాయకులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టిన మిలియన్ మార్చ్‌కు తెలంగాణ న్యాయవాదులు ముందు వరుసలో ఉండి విజయ వంతం చేశారాని బార్ అసోసియేషన్ అధ్యక్షులు హర్షవర్ధన్ తెలిపారు. నాటి పోరాటంలో పాల్గొన్న న్యాయవాదులు మాణిక్ ప్రభు గౌడ్, తిరుమల్ రావు, శివకుమార్ దాస్ లను ఘనంగా సత్కరించారు. పోరాటం లో పాల్గొన్న న్యాయవాదులు అదర్శనంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ చారి, హర్షవర్ధన్, కె. రాజేశ్ కుమార్, అనిల్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మహిళ లకు బహుమతుల ప్రదానం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అం బర్‌పేట డివిజన్ నరేంద్ర నగర్‌లో బీఆర్ఎస్ నాయ కురాలు స్వాతి ఆధ్వర్యంలో మహిళ లకు ఆటల పోటీలు నిర్వహించారు. సోమవార ం కార్యక్ర మానికి కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ హాజరై.. పోటీ ల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమ తులను ప్రదానం చేశారు. బీఆర్ ఎస్ నాయ కులు లవంగు అంజనేయులు, మహేశ్ ముదిరాజ్, జైన్ కుమార్, రోజా, రేఖ, రాధ, శైలజ, శ్రవంతి, లక్ష్మి, మాధవి, రమాదేవి పాల్గొన్నారు. – గోల్నాక, మార్చి 10

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు అవసరం

సీబీఐటీ విద్యార్థులతో బెజగం శ్రీనివాస్, రమేశ్

అబిడ్స్, మార్చి 10 : విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు తరచూ పోటీలు నిర్వహించడం ఎంతో అవసరమని వాసు గ్రూఫ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ అధినేతలు బెజగాం శ్రీనివాస్, బెజగం రమేశ్ లు పేర్కొన్నారు. సీబీఐటీ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక వేడుకలకు సహకారం అందించడంతో విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రూపు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజులలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు చూస్తామని అన్నారు. సన్మానించిన వారిలో ఈబీఐజీ మెకానిక్ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థులు బేజిని చిదానంద కృష్ణ, బండారు హర్షిత్, బెల్లం కొండ విజయ్, రామకృష్ణార్జున్, పారుపల్లి గౌతం తదితరులు ఉన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

రవీంద్ర భారతి, మార్చి 10 : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని, దీంతో దేశం తల్లిదండ్రులు అభివృద్ధి చెందుతారని ఆ దిశగా విద్యార్థులు దేశభక్తిని కూచిపూడి నృత్యం భరతనాట్యం యోగా లాంటివి నేర్చుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం రవీంద్ర భారతి లోని మెయిన్ హాల్‌లో సత్యమాల వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్‌అకాడమీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో పనిచేస్తున్న కూచిపూడి నాట్య గురువులు, సంఘ సేవకులకు నాట్య కళా భూషణ్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఆర్. కృష్ణయ్య విచ్చేసి జ్యోతి ప్రజలను చేసి మాట్లాడుతూ.. భరత నాట్యం, కూచిపూడి యోగా వంటి మన దేశ వారసత్వ కళారూపాలను ప్రతి ఒక్క భారతీయుడు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో దేశభక్తి మన దేశ సంస్కృతి సంప్రదాయాలపై పూర్తి అవగాహన వస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కూడా పెరుగుతుందని చెప్పారు. సిరి అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులకు రవీంద్రభారతిలో కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించిన విద్యార్థులకు నిర్వాహకులు ఏకవీర సురేశ్ యాదవ్‌ను ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య అభినందించారు. సభకు ముందు విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం తదితర నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నూతన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని సత్కరిస్తున్న ప్రతినిధులు

అబిడ్స్, మార్చి 10: గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీగా ఎన్నికైన శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నల్గొండ, వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్‌రెడ్డి ఎన్నికలలో ఘన విజయం సాధించినందుకు పీఆర్‌జీటీఏ ఆధ్వర్యంలో సత్కరించారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల టైం టేబుల్ సవరణ, 010 నుండి వేతనాలు, కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్ నియామకాలు తదితర సమస్యల గురించి చర్చించగా స్పందిస్తూ గురుకుల ఉపాధ్యాయుల ప్రతీ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని నూతన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం లోపల సవరణ చేయిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి , హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి , జాయింట్ సెక్రెటరీ ఉప్పు అశోక్ , ట్రెజరర్ నిర్మలా నందం , ఆర్గనైజింగ్‌సెక్రెటరీ కొత్తూరి రామకృష్ణారెడ్డి , ఎంజేపీబీసీ అధ్యక్షుడు గుర్రం రమేశ్‌గౌడ్, టీఫ్రిమ్ అధ్యక్షుడు పానుగంటి విజయకుమార్, ప్రధాన కార్యదర్శి చీదేటి లక్ష్మారెడ్డి , ఉపాధ్యక్షుడు చెలకాని సంజీవ రెడ్డి , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొప్పుల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామినేని శ్రీనివాసరావు భౌతిక కాయానికి సంతాపం

టీఎన్జీవో కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాసరావు అలియాస్ బొట్టు శీనన్న జీవితమంతా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలతో కొనసాగిందని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ అన్నారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్న బొట్టు శీనన్న ఆదివారం రాత్రి మృతి చెందడం బాధాకరమని అన్నారు. సోమవారం కేంద్ర సంఘం కోశాధికారి బొట్టు శీనన్న బౌతిక కాయానికి ఆయన నివాళ్లు అర్పించారు. నివాళులు అర్పిస్తున్న వారిలో టీఎన్జీవో సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు ముత్యాల సత్యనారాయణ గౌడ్, టీ జీ వో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, టీఎన్జీవో వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కేంద్ర కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

– సుల్తాన్ బజార్, మార్చి 10

ముగిసిన ఫొటో ఎగ్జిబిషన్

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని ప్రాంగణంలో గిరిజన మహిళలు, పండుగలు, ప్రదర్శనలో గిరిజన మహిళల జీవన శైలి, వారి ఆచారాలు, సంస్కృతి, వారసత్వ సంపదలను ఈ ఫొటో ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ప్రదర్శను గత వారం రోజులుగా ప్రదర్శించారు. ముగింపు రోజున పలువురు వక్తలు విచ్చేసి ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. తిలకించిన వారిలో చాకలి ఐలమ్మ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సూర్యధనంజయ్,సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, విమలక్క, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణలు విచ్చేసి తిలకించారని నిర్వాహకుడు డీఎం. అర్జున్ తదితరులు తెలిపారు.

– రవీంద్రభారతి

లిఫ్ట్ వైరు తెగి.. గాయాలు

గోల్నాక, మార్చి 10: గోల్నాకలోని యూనిసన్ గ్రూప్ పాఠశాలలో ప్రమాదం తప్పింది. అంబర్ పేట పోలీసులు తెలిపిన ప్రకారం.. యూనిసన్ పాఠశాలలో గత ఆదివారం రాత్రి లిఫ్ట్ లో వెళ్తుండగా.. లిఫ్ట్ వైర్ తెగిపోవడంతో 4వ అంతస్తు నుంచి కిందికి జారిపోయింది. ఈ ఘటనలో లిఫ్ట్ లో ఉన్న ఆరుగురికి స్వల్ప గాయాలు కాగా.. పాఠశాల యాజమాన్యం వారిని చికిత్స నిమిత్తం స్థానిక దవాఖానకు తరలించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నవ వధువు అదృశ్యం

మెహిదీపట్నం, మార్చి 10 : కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ డివిజన్ లో ఉండే ఓ వ్యక్తితో ఓ నవవధువు అదృశ్యమైంది. లంగర్ హౌస్ గొల్ల బస్తీ లో నివసించే ఓ యువతితో గోల్కొండ డి విజన్‌లో ఉండే అరవింద్ కొన్ని ఏళ్లుగా సా న్నిహిత్యం ఉంది. ఆ యువతికి అత్తాపూర్‌కు చెందిన యువకుడితో 15 రోజుల క్రితం వివాహం అయింది. కాగా మూడు రోజుల క్రితం జ్యోతిని బండ్లగూడ సమీపంలోని ఆర మైసమ్మ దేవాలయం వద్ద కలుసు కొని. అక్కడి నుంచి ఇద్దరు కలిసి పారి పోయారు. ఆ వ్యక్తికి ఇదివరకే పెండ్లి అయి నట్లు తెలిసింది. యువతి కుటుంబ సభ్యు లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

మారణాయుధంతో తిరుగుతున్న ఇద్దరి కి జైలు శిక్ష



జైలు శిక్ష పడిన ఇద్దరు నిందితులు

కార్వాన్, మార్చి10 : మారణాయుధంతో తిరుగుతున్న ఇద్దరు విద్యార్థులకు రెండు రోజుల జైలు శిక్ష పడిన ఘటన టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపిన ప్రకారం.. కార్వాన్‌కు చెందిన మహ్మద్ ఇషాక్(21), మహ్మద్ జియాహుల్ హక్ జిలానీ(22) ఇద్దరు విద్యార్థులు. ఈ నెల 7వ తేదీన అర్ధరాత్రి టప్పాచబుత్రా పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కత్తి దాచుకొని తిరుగుతున్నట్లు గుర్తించి వారి వద్ద నుంచి కత్తిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరచగా 12వ ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నిందితులిద్దరికీ రెండు రోజుల సాధారణ జైలు శిక్ష వేస్తూ తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలని చట్టాన్ని గౌరవించాలన్నారు. ఎవరైనా సరే చట్టవ్యతిరేకంగా నడుచుకుంటే జైలు శిక్ష తప్పదని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తప్పుడు దారిలో నడవద్దని సూచించారు.

నిషాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

వైభవంగా ఫాల్గుణి మేళా

మధ్య నిషాన్ శోభాయాత్ర ఘనంగా సాగింది. కలియుగ కృష్ణుడిగా పేరొందిన శ్యాం బాబా మహాభారత యుద్ధం లో తన శిరస్సును కృష్ణునికి దానమిచ్చే రోజుగా చెప్పుకునే ఫాల్గుణి వేడుకలు శ్యామ్ మందిర్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. శ్యాం బాబాకు 56 వివిధ రకాల ప్రత్యేకంగా తయారుచేసిన స్వచ్ఛమైన నేతి మిఠాయిలను నైవేద్యంగా వేద పండితులు, పూజారులు సమర్పించారు. ఈ మేళాలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఈ నిషాన్ యాత్రలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. శ్యాం బాబా మందిర్ సేవ సమితి అధ్యక్షుడు చంద్రకాంత్ డకోటియా, కార్యదర్శి ఇంద్రకరణ్ అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ రాందేవ్ అగర్వాల్, రాజ్‌కుమార్‌విగ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఆరెకటిక మహా సభను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న అఖిలభారత కటిక ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. విజయభాస్కర్ తదితరులు

సుల్తాన్ బజార్/ మెహిదీపట్నం, మార్చి 10 : తెలంగాణ రాష్ట్ర ఆరె కటిక మహాసభ హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో మార్చి 11 (మంగళవారం)న సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని అఖిల భారత కటిక ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎస్. విజయ భాస్కర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకోలెకార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసే మహా సభ గురించి వివరించారు. ఈ తెలంగాణ ఆరె కటిక మహా సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చకోలె కార్ లక్ష్మీ శ్రీనివాస్, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరె కటికలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరె కటికల సమస్యలైన ఆరె కటికలకు కార్పొరేషన్ ఏర్పాటు, కోకాపేట్ లోని ఆరె కటికలకు కేటాయించిన ఎకరం భూమిలో భవన నిర్మాణం, శాసన మండలిలో ఆరె కటికలకు అవకాశం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా జంటనగరాలలోని గౌలిపుర, జియా గూడ, కాచిగూడ, బోయి గూడ కమేళాలను ఆధునీకరించి ఆరె కటికలకు కేటాయించాలని, ఇంకా అనేక సమస్యల పరిష్కారానికి ఆరెకటిక మహా సభ దోహదం చేస్తుందని విజయ భాస్కర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరె కటికలు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

గ్లకోమా వారోత్సవాలు ప్రారంభం

మెహదీపట్నం సరోజినీ దేవి కంటి ఆస్పత్రిలో గ్లకోమా వారోత్సవాలను సోమవారం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టినా, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగార్జున చారి, సరోజనీదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని, డాక్టర్ వెంకటరత్నం పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 10

తెలంగాణ శాసన మండలి సభ్యుడిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్ పేరును పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించడంతో సోమవారం కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు కోడూరి శ్రీధర్ సాగర్ దాసోజు శ్రవణ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

– మెహిదీపట్నం, మార్చి 10

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

గోషామహల్ నియోజకవర్గం అక్రమ నిర్మాణాలకు అడ